రిటైర్డ్ ఉద్యోగుల తొలగింపు

- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం
- కుడాలో ఐదుగురికి ఉద్వాసన

వరంగల్, మార్చి 28: ఉద్యోగ విరమణ చేసిన తర్వాత వివిధ ప్రభుత్వ శాఖల్లో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పని చేస్తున్న వారిని ప్రభుత్వం తొలగించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగా కుడాలో విధులు నిర్వర్తిస్తున్న ఐదుగురు రిటైర్డ్ ఉద్యోగులకు ఉద్వాసన పలికింది. 2020 మార్చిలో తహసీల్దార్‌గా రిటైర్డ్ అయిన సత్యనారాయణరావు అదే ఏడాది జూన్‌లో కుడాలో ఎస్టేట్ అధికారిగా కాంట్రాక్ట్ పద్ధతిలో ఉద్యోగంలో చేరారు. డీఈగా 2016లో ఉద్యోగ విరమణ చేసిన సుధాకర్ 2017లో డీఈగా కుడాలో చేరారు. 2014లో ఏవోగా రిటైర్డ్ అయిన స్వామి 2015లో కుడాలో ఏవోగా చేరారు. 2017లో డీఈగా విరమణ చేసిన శశిధర్ 2023లో లీగల్ అధికారిగా కుడాలో చేరారు. ఏఈగా 2016లో రిటైర్డ్ అయిన రాజమౌళి నెల రోజుల్లోనే కాంట్రాక్ట్ ఏఈగా కుడాలో చేరారు. 2016లో జూనియర్ అసిస్టెంట్‌గా రిటైర్డ్ అయిన సత్యనారాయణ రెండు నెలల్లో కాంట్రాక్ట్ పద్ధతిలో ఉద్యోగంలో చేరారు. వీరిని ప్రభుత్వం తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

భర్త మృతికి కారణమైన భార్య, అత్తామామలు అరెస్టు

నర్సంపేట, మార్చి 28: భర్త ఆత్మహత్యకు కారకులైన భార్య, అత్తామామలను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసుల కథనం ప్రకారం.. మండలంలోని జంగాలపల్లి తండాకు చెందిన భూక్యా సుమన్ వివాహం బంగ్లా యార్లగడ్డతండాకు చెందిన లూనావత్ కల్యాణితో ఏడేళ్ల క్రితం జరిగింది. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. కొంతకాలం క్రితం భార్యాభర్తల మధ్య గొడవల కారణంగా కల్యాణి పుట్టింటికి వెళ్లింది. కాపురానికి రావాలని సుమన్ కోరగా, తాము చేసిన అప్పులు తీర్చి ఇళ్లరికం రావాలని వారు షరతు పెట్టారు. దీంతో మనోవేదనకు గురైన సుమన్ జనవరి 2న ఇంట్లో పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు వరంగల్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ జనవరి 4న మృతి చెందాడు. సుమన్ రాసిన సూసైడ్ నోట్ ఆధారంగా విచారణ చేపట్టి, అతడి భార్య తోపాటు అత్త భద్రమ్మ, మామ లింగ్యాను శుక్రవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు నర్సంపేట ఎస్సై గౌడ అరుణ్‌కుమార్ తెలిపారు.

42 శాతం బీసీ రిజర్వేషన్ చట్టం చేయాలి

మాట్లాడుతున్న ముంజాల రాజేందర్‌గౌడ్

నర్సంపేట, మార్చి 28: కేంద్ర ప్రభుత్వానికి బీసీలపై ప్రేమ ఉంటే 42 శాతం రిజర్వేషన్ చట్టం చేసి, 9వ షెడ్యూల్‌లో చేర్చాలని బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి ముంజాల రాజేందర్‌గౌడ్ డిమాండ్ చేశారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బిల్లు పెట్టడం ఎంత ముఖ్యమో.. అది చట్టంగా మారే వరకు అందరూ ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. బిల్లు పాస్ అయ్యే వరకూ బీసీ రాజ్యాధికార సమితి నిరంతరం పోరాడుతుందనారు. బీసీలకు విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. మహిళా కోటా 33 శాతం బిల్లులో కూడా బీసీ మహిళల వాటా ఎంతో తేల్చాలన్నారు. సమావేశంలో బీసీ వ్యవస్థాపక అధ్యక్షుడు దాసు సురేశ్, నర్సంపేట నియోజకవర్గ ఇన్‌చార్జి వంగ రవి, కన్వీనర్ కుండె శ్రీశైలం, కుండె ప్రభాకర్, కూస రాజేందర్, రామగిరి నాగరాజు, సుమన్, విష్ణుమూర్తి పాల్గొన్నారు.

అందరికీ అమ్మవారి ఆశీస్సులు ఉండాలి

బద్దిపోచమ్మకు మొక్కులు చెల్లిస్తున్న పెద్ది

నల్లబెల్లి, మార్చి 28: నర్సంపేట నియోజకవర్గ ప్రజలందరికీ బద్దిపోచమ్మ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కోరారు. మండలంలోని బోల్లోనిపల్లెలో రెండేళ్లకోసారి బద్దిపోచమ్మ జాతర అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం జరిగిన జాతరకు పెద్ది సుదర్శన్‌రెడ్డి-స్వప్న దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అమ్మవారికి వెయ్యి కండ్ల బోనం సమర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి, మాజీ వైస్ ఎంపీపీ పాలెపు రాజేశ్వర్‌రావు, మాజీ ఎంపీటీసీ బోళ్ల శ్రీలత, సర్పంచ్‌లు నానెబోయిన రాజారాం, తిప్పని రవి, గుగులోత్ సారయ్య, దేవేందర్, రమేశ్, నాయకులు పాల్గొన్నారు. సీఐ సాయిరమణ, ఎస్సై గోవర్ధన్ బందోబస్తు చేపట్టారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I **KOMPELLI NIHARIKA** (New Name) Resident of H.No: 3-142, Bayyaram (V &Mdl) Mahabububad Dist-507211, Telangana. T.G. Have changed my name from **PAKHALA NIHARIKA D/o RAVI W/o KOMPELLI BHARATH,** to **KOMPELLI NIHARIKA** for all purposes.

CHANGE OF NAME

I, **MADDELA JAYAPRAKASH**, S/o. **MADDELA SHANKAR RAO**, Aged 45 years, , R/o. H.No. 2-8-14, GMR Amrit, Flat No. 101, Waddepally, Hanamkonda Mandal, Hanumakonda Dist. My son name Changed from **MADDELA ROHAN** S/o **MADDELA JAYAPRAKASH** to **MADDELA THAMAN** S/o **MADDELA JAYAPRAKASH.** for all purposes.

CHANGE OF NAME

★ I, **MANCHANA RANI** W/o **MANCHANA CHANDRAKANTH**,(OLD NAME) R/o H.no.8-9-174, OPP:Jubliee Society Apartments. Station Road Warangal, PolavariStreet, Warangal, Dist: Warangal Urban, Telangana : 506002, have changed my name as **MANCHANA SWARUPA RANI** W/O **MANCHANA CHANDRAKANTH** (NEW NAME) for all purposes.

NTW-17545

PLOT FOR SALE

★వరంగల్ హైవే రఘునాథ్‌పల్లికి దగ్గరలో 2 లక్షలకే 121 Sq.yds. Plots అన్ని డెవలప్‌మెంట్స్‌తో కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 8523041059.

NT-329891

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961

WARANAGAL 9182777556

JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

గౌరవ వేతనం నిధుల విడుదలెప్పుడో?

- ఐదు నెలలైనా అందని వేతనాలు
- ఇబ్బంది పడుతున్న ఆపరేటర్లు

నల్లబెల్లి ఎంపీడీవో కార్యాలయంలో కులగణన ఆన్‌లైన్ ప్రక్రియపై ఆరా తీస్తున్న జడ్పీ సీఈవో రాంరెడ్డి(ఫైల్)

నల్లబెల్లి, మార్చి 28: గౌరవ వేతనం నిధుల విడుదలలో రేవంత్‌రెడ్డి సర్కార్ జాప్యం చేస్తుండడంలో ఆంతర్యమేమిటని సర్వే విధులు నిర్వర్తించిన సిబ్బంది ప్రశ్నిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2024 నవంబర్ 9 నుంచి 50 రోజులు, 2025 ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు 12 రోజులు రాష్ట్రవ్యాప్తంగా కులగణన కార్యక్రమం నిర్వహించింది. కులగణనలో పాల్గొన్న ప్రభుత్వ అధికారులు, సూపర్‌వైజర్లకు రూ. 12 వేలు, ఎన్యుమరేటర్లకు రూ. 10 వేలు చెల్లిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. కులగణన సర్వేను ఆన్‌లైన్ చేసేందుకు ప్రభుత్వ కంప్యూటర్ ఆపరేటర్లకు ఒక్కో ఫామ్‌కు రూ. 15, ప్రైవేట్ ఆపరేటర్లకు రూ. 30 చెల్లించేందుకు ప్రభుత్వం అంగీకరించింది. నర్సంపేట నియోజకవర్గంలోని చెన్నరావుపేట మండలంలో 72 మంది ఎన్యుమరేటర్లు, 10 మంది సూపర్‌వైజర్లు, 73 కంప్యూటర్ లాగిన్లు, ఖానాపురంలో 61 మంది ఎన్యుమరేటర్లు, 9 మంది సూపర్‌వైజర్లు, 69 కంప్యూటర లాగిన్లు, నెక్కొండలో 76 మంది ఎన్యుమరేటర్లు, 15 మంది సూపర్‌వైజర్లు, 93 కంప్యూటర్ లాగిన్లు, దుగ్గొండిలో 73 మంది ఎన్యుమరేటర్లు, 12 మంది సూపర్‌వైజర్లు, 97 కంప్యూటర్ లాగిన్లు, నల్లబెల్లిలో 69 మంది ఎన్యుమరేటర్లు, ఏడుగురు సూపర్‌వైజర్లు, 72 కంప్యూటర్ లాగిన్లు, నర్సంపేటలో 65 మంది ఎన్యుమరేటర్లు, 9 మంది సూపర్‌వైజర్లు, 79 మంది కంప్యూటర్ లాగిన్లు పని చేశారు. వీరికి ఇప్పటి వరకు విధులు విడుదల కాలేదు. కలెక్టర్ స్పందించి కులగణన హనరోరియం నిధులు విడుదల చేయాలని కోరుతున్నారు. ఈ సందర్భంగా నల్లబెల్లికి చెందిన ప్రైవేట్ కంప్యూటర్ ఆపరేటర్ మార్త శ్రీకాంత్ మాట్లాడుతూ రాత్రనకా, పగలనకా పని చేశామని, ఒక్కో ప్రైవేట్ ఆపరేటర్‌కు రూ. 16 వేల నుంచి రూ. 20 వేల వరకు రావాల్సి ఉందని ఆవేదన వ్యక్తం చేశాడు. ఐదు నెలలైనా నిధులు విడుదల కావడం లేదని వాపోయాడు.

నర్సంపేట: కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల పరిస్థితి దయనీయంగా మారిందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆలనాపాలన కరువైందని, గురుకుల పాఠశాలలు, సర్కారు బడుల్లో మౌలిక వసతుల కల్పన, పరిశుభ్రత పాటించడం లేదని వాపోతున్నారు. మహేశ్వరం ప్రాథమిక పాఠశాలలో మరుగుదొడ్ల దుస్థితిని చూస్తే నిర్వహణ ఎలా ఉందో మీకే అర్థమవుతుంది.

అగ్నివీర్‌కు 8 మంది విద్యార్థులు

అభిలాష్, రాజేందర్, సాయికుమార్

ఖానాపురం, మార్చి 28: అశోక్‌నగర్ సైనిక్‌స్కూల్‌కు చెందిన 8 మంది డిగ్రీ విద్యార్థులు అగ్నివీర్‌కు ఎంపికైనట్లు సైనిక్‌స్కూల్ ప్రిన్సిపాల్ గట్ల సురేందర్ తెలిపారు. సైనిక్ డిగ్రీ కళాశాలలో బీఏ ద్వితీయ సంవత్సరం నుంచి కె.ఆనంద్, కె.అంజి, ఆర్.ఆకాశ్, బీఏ తృతీయ సంవత్సరం నుంచి జె.అభిలాష్, డి.రాజేందర్, కె.సాయికుమార్, బీఎస్సీ ప్రథమ సంవత్సరం నుంచి వై.ఈశ్వర్, బీఎస్సీ ద్వితీయ సంవత్సరం నుంచి బి.శ్రావణ్ అగ్నివీర్‌కు ఎంపికయ్యారు. ఏకకాలంలో 8 మంది విద్యార్థులు అగ్నివీర్‌కు ఎంపికై దేశ రక్షణ దళంలోకి వెళ్లడంపై సైనిక్‌స్కూల్ డైరెక్టర్ శ్రీనివాసస్వామి, ఉప్పలయ్య, కుమార్‌తోపాటు రీజినల్ కోఆర్డినేటర్ డీఎస్ వెంకన్న విద్యార్థులను అభినందించారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నర్సంపేట, మార్చి 28: మండలంలోని గుంటూరుపల్లికి చెందిన భీమినేని వెంకటరత్నమ్మ(66) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నేతలు గ్రామానికి చేరుకొని వెంకటరత్నమ్మ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు గుగులోత్ శ్రీను, గురిజాల గ్రామ అధ్యక్షుడు చిన్నపెల్లి నర్సింగం, మాజీ ఎంపీటీసీలు గడ్డం కొమురయ్య, బండారి శ్రీలత-రమేశ్, క్లస్టర్ ఇన్‌చార్జి, న్యాయవాది మోటూరి రవి, పార్టీ మండల ఉపాధ్యక్షుడు అల్లి రవి, నాయకులు చుండు ప్రశాంత్, చుండు వెంకటేశ్వర్లు, మంచిక హరీశ్, బుర్రి సాంబయ్య, పత్రి కుమారస్వామి, నగేశ్, నర్సింగం పాల్గొన్నారు.

'ఆపదమిత్ర' వలంటీర్లకు శిక్షణ

హసన్‌పర్తి, మార్చి 28: మండలకేంద్రంలోని టీటీడీసీలో వరంగల్ ఆపదమిత్ర వలంటర్లకు జిల్లా అగ్నిమాపక విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం శిక్షణ ఇచ్చారు. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు చేతులు, శరీరానికి గాయాలైనప్పుడు ఎలా ముందు జాగ్రత్తలు తీసుకోవాలో ప్రాక్టికల్‌గా వలంటీర్లకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ముఖ్య ప్రణాళికాధికారి గోవిందరాజన్ పాల్గొన్నారు.

రాయితీపై వ్యవసాయ పరికరాలు

రాయపర్తి/సంగెం/గీసుగొండ, మార్చి 28: రాయితీ వ్యవసాయ పరికరాల కోసం మహిళా రైతులు దరఖాస్తు చేసుకునేందుకు శనివారం తుది గడువు అని రాయపర్తి ఏవో గుమ్మడి వీరభద్రం, సంగెం ఏవో చట్ల యాకయ్య, గీసుగొండ ఏవో హరిప్రసాద్‌బాబు తెలిపారు. ఆసక్తి గల మహిళా రైతులు నేడు సాయంత్రం 5 గంటల్లోగా దరఖాస్తు చేసుకోవాలని వారు కోరారు.

మార్కెట్‌కు 4 రోజులు సెలవు

నర్సంపేట, మార్చి 28: పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌కు శనివారం నుంచి మంగళవారం వరకు నాలుగు రోజులు సెలవు ఇస్తున్నట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్ తెలిపారు. బుధవారం నుంచి మార్కెట్ యార్డులో కార్యకలాపాలు యథావిధిగా కొనసాగుతాయని పేర్కొన్నారు. రైతులు గమనించి సెలవు రోజులు మార్కెట్‌కు సరుకులు తీసుకురావొద్దని కోరారు.

నేడు సర్వసభ్య సమావేశం

కరీమాబాద్, మార్చి 28: ఫోర్టురోడ్డులోని ఖిలావరంగల్ పీఏసీఎస్ భవనంలో శనివారం సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు చైర్మన్ కేడల జనార్దన్ తెలిపారు. ఉదయం 11 గంటలకు నిర్వహించనున్న సమావేశానికి డైరెక్టర్లు, రైతులు సకాలంలో హాజరు కావాలని సూచించారు. సంఘం అభివృద్ధికి ఏర్పాటు చేయనున్న ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

'పంజాబ్ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలి'

వరంగల్‌చౌరస్తా, మార్చి 28: పంజాబ్, ఢిల్లీ సరిహద్దుల్లో రైతు సంఘాల నాయకులపై లాఠీచార్జి చేయడంతోపాటు రైతు సంఘాల నాయకులు జగ్జీత్‌సింగ్ దలేవాల్, శ్రవణ్‌సింగ్ పాంతర్‌పై తప్పుడు కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తూ శుక్రవారం వరంగల్ హెడ్ పోస్టాఫీస్ సెంటర్‌లో సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కేంద్రం, పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రైతు ఉద్యమాన్ని అణచివేయడానికి బీజేపీ, ఆమ్ ఆద్మీ ప్రభుత్వాలు ఏకమయ్యాయని దుయ్యబట్టారు.

ఫైనాన్స్ వేధింపులు తట్టుకోలేక యువకుడి ఆత్మహత్య

కాశీబుగ్గ, మార్చి 28: ఫైనాన్స్ వేధింపులు తట్టుకోలేక యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన వరంగల్ 20వ డివిజన్‌లోని శాంతినగర్‌లో జరిగింది. మృతుడి భార్య పర్లపల్లి దీపిక కథనం ప్రకారం.. పర్లపెల్లి శ్రీనివాస్(37) తాపీమేస్త్రి పని చేస్తున్నాడు. గతేడాది ఐటీఎఫ్ఎల్ ప్రైవేట్ ఫైనాన్స్ పరకాల బ్రాంచ్‌లో ఇంటి అవసరాల కోసం లోన్ తీసుకున్నాడు. ప్రతినెలా సక్రమంగానే ఈఎంఐలు కడుతున్నాడు. ఈ నెల డబ్బులు సర్దుబాటు కాకపోవడంతో వచ్చే నెలా చెల్లిస్తానని రికవరీ ఏజెంట్లకు సమాచారం ఇచ్చాడు. వారు వినిపించుకోకుండా డబ్బులు కట్టాలని వేధించారు. ఇల్లును వేలం వేస్తామని బెదిరించారు. దీంతో మనస్తాపం చెందిన శ్రీనివాస్ గురువారం మధ్యాహ్నం ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఫైనాన్స్ సిబ్బందిపై మృతుడి భార్య ఇంతే జార్‌గంజ్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.

'విజయ యాత్రను జయప్రదం చేయాలి'

పోస్టర్ ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

వరంగల్, మార్చి 28: హిందూ సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీరామ నవమి రోజు నిర్వహించ తలపెట్టిన హిందూ విజయ యాత్రను జయప్రదం చేయాలని సేవా సమితి అధ్యక్షుడు నాగపూరి వెంకటేశ్‌గౌడ్ పిలుపునిచ్చారు. భద్రకాళీ దేవస్థానం ఆవరణలో శుక్రవారం విజయ యాత్ర వాల్ పోస్టర్లను ఆలయ ప్రధాన అర్చకుడు శేషు చేతులమీదుగా ఆవిష్కరించారు. శ్రీరామ నవమి రోజు సాయంత్రం 4 గంటలకు కడిపికొండ బ్రిడ్జి వద్ద విజయ యాత్ర ప్రారంభమై కాజీపేట, సుబేదారి, హనుమకొండ చౌరస్తా, పోచమ్మమైదాన్ మీదుగా వరంగల్ దుర్గేశ్వరాలయం వరకు సాగుతుందని తెలిపారు. ఈ యాత్రలో పెద్ద ఎత్తున రామ భక్తులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. అర్చకుడు భద్రకాళీ శేషు మాట్లాడుతూ శోభాయాత్రలు హిందువుల్లో చైతన్యం నింపుతాయన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కనుకుంట్ల రంజిత్, హిందూ సేవా సమితి సభ్యులు వెంకట్ రెడ్డి, క్రాంతి, నిఖిల్, రవి, నవీన్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

వాగులో పడి మత్స్యకారుడి మృతి

కృష్ణకాంత్ (ఫైల్)

రాయపర్తి, మార్చి 28: మండలకేంద్రంలోని గంగపుత్ర కాలనీకి చెందిన పిల్లి కృష్ణకాంత్(29) చేపల వేటకు వెళ్లి వాగులో నీట మునిగి మృతి చెందాడు. ఎస్సై కొంగ శ్రవణ్‌కుమార్ కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన కృష్ణకాంత్ ఈ నెల 25న ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో చేపల వేటకు వెళ్లాడు. సాయంత్రమైనా ఇంటికి తిరిగి రాకపోవడంతో కృష్ణకాంత్ ఆచూకీ కోసం కుటుంబ సభ్యులు వెతికారు. అయినా ఫలితం లేకుండా పోయింది. ఈ క్రమంలో మండలంలోని మైలారం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ మాటు కాల్వ సమీపంలో శుక్రవారం ఉదయం శవమై కనిపించాడు. రైతులు మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. మృతుడి తల్లి స్వరూప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కలెక్టర్ గారూ... పట్టాలు అందించరూ..



కలెక్టర్ చిత్రపటాలతో నిరసన తెలుపుతున్న గుడిసె వాసులు

నర్సంపేట, మార్చి 28: కలెక్టర్ గారూ... గుడిసె వాసులకు పట్టాలు అందించాలి అంటూ పట్టణంలోని అంబేద్కర్‌నగర్ గుడిసెవాసులు విజ్ఞప్తి చేశారు. పాత తహసీల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మెస్పీ, డీబీఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షల్లో శుక్రవారం గుడిసెవాసులు కలెక్టర్ సత్యశారద చిత్రపటాలను చేతబూని వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ దీక్షకు ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేశ్ సంఘీభావం ప్రకటించారు. దీక్షల్లో ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రతినిధి కల్లెపల్లి ప్రణయ్‌దీప్, ప్రజా దండోరా వ్యవస్థాపకుడు అందె రవి, డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, మాలతి, లత, రవి, విమల, విజయ, సమ్మక్క, వనజ, సరస్వతి, నిర్మల, వనజ, నాగలక్ష్మి, రాజు, వేణు, సుధాకర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

సంగెం ఎస్సైపై మామునూరు ఏసీపీకి ఫిర్యాదు

బాధితులతో మాట్లాడుతున్న ఏసీపీ తిరుపతి

కరీమాబాద్, మార్చి 28: మామునూరు సబ్ డివిజన్ పరిధిలోని సంగెం పోలీస్‌స్టేషన్ ఎస్సైపై ఎమ్మార్పీఎస్ నాయకులు శుక్రవారం మామునూరులోని ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ తిరుపతిని కలిసి ఫిర్యాదు చేశారు. ఎమ్మార్పీఎస్ సంగెం మండలం అధ్యక్షుడు దామెర కిశోర్‌పై ఇటీవల హత్యాయత్నం జరిగింది. ఈ మేరకు ఎస్సై నరేశ్‌కు ఫిర్యాదు చేసినట్లు నాయకులు తెలిపారు. న్యాయం చేయాల్సిన ఎస్సై బాధితులను బెదిరిస్తున్నాడని ఆరోపించారు. విచారణ జరిపి ఎస్సైతోపపాటు దురుసుగా ప్రవర్తించిన హోంగార్డు పరికి కిషన్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఏసీపీని కలిసిన వారిలో నాయకులు మంద కుమార్, వేల్పుల సూరన్న, బొడ్డు దయాకర్, బుర్రి సతీశ్, బిర్రు మహేందర్, మంద రాజు తదితరులు ఉన్నారు.

పెళ్లి ఆలస్యమవుతున్నదని యువకుడి ఆత్మహత్య

సాయి(ఫైల్)

నెక్కొండ, మార్చి 28: ప్రేమించిన అమ్మాయిని పెళ్లి చేసుకునేందుకు యువకుడు సిద్ధపడగా, పెద్దలు మూడు నెలలపాటు వాయిదా వేయడంతో క్షణికావేశంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్సై ఎం.మహేందర్ కథనం ప్రకారం.. మండలంలోని దీక్షకుంటకు చెందిన ముడుసు సాయి(28) హైదరాబాద్‌లో ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. దీక్షకుంటకు చెందిన ఓ యువతిని ప్రేమించాడు. ఇరుపక్షాల పెద్ద మనుషులు పెళ్లి చేసేందుకు అంగీకరించారు. కానీ, పెళ్లిని మూడు నెలలపాటు వాయిదా వేశారు. తన వివాహం ఆలస్యమవుతుందని భావించిన సాయి క్షణికావేశంలో శుక్రవారం ఉదయం ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తండ్రి నర్సింహస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.

రేపటి నుంచి సీతారాముల కల్యాణ మహోత్సవాలు

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ట్రస్ట్ సభ్యులు

ఖిలావరంగల్, మార్చి 28: శివనగర్ శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో ఆదివారం నుంచి శ్రీసీతారామచంద్రస్వామి నవరాత్రోత్సవాలు జరగనున్నట్లు ఆలయ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి మంచాల కృష్ణమూర్తి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం శివనగర్‌లోని ఆలయంలో పుష్కరకాల కుంభాభిషేక మహోత్సవాలు, సీతారాములు కల్యాణ మహోత్సవాల కరపత్రాలు ఆవిష్కరించారు. 30న సుప్రభాత సేవతో కార్యక్రమాలు ప్రారంభమై 7న ఉంజలి సేవతో మహోత్సవాలు ముగుస్తాయని నిర్వాహకులు తెలిపారు.

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ సంధ్యారాణి

దివ్యాంగులకు ప్రత్యేక గుర్తింపు కార్డులు

ఖిలావరంగల్, మార్చి 28: దివ్యాంగుల కోసం కేంద్ర ప్రభుత్వం వైకల్యం ప్రత్యేక గుర్తింపు కార్డులు జారీ చేయనుందనని అదనపు కలెక్టర్ జీ సంధ్యారాణి అన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం దివ్యాంగులకు యూడీఐడీ కార్డులకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. యూడీఐడీ కార్డులు ఉన్న దివ్యాంగులకు మాత్రమే కేంద్ర ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయన్నారు. రాష్ట్రస్థాయిలో ఇప్పటికే సదరం సర్టిఫికెట్ తీసుకున్న వారికి యూడీఐడీ కార్డులను ఆటోమెటిక్‌గా జనరేట్ చేసి లబ్ధిదారుల ఇంటికి పోస్టు ద్వారా పంపిస్తున్నారన్నారు. కొత్తగా సర్టిఫికెట్ కావాల్సిన వారు, సదరం సర్టిఫికెట్ తేదీ ముగిసి రెన్యువల్ చేసుకోవాల్సిన వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. యూడీఐడీ కార్డు కోసం దివ్యాంగులు www.swavlambancard.gov.in వెబ్‌సైట్‌లో నేరుగా లేదా మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

పర్వతగిరి: సుభద్రాదేవి పాడె మోస్తున్న దయాకర్‌రావు

బాధిత కుటుంబాలకు ఎర్రబెల్లి పరామర్శ

పర్వతగిరి/వర్ధన్నపేట, మార్చి 28: తన మేనత్త కుటుంబాన్ని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పరామర్శించారు. వరంగల్ ఎనుమాముల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తక్కళ్లపల్లి నారాయణరావు తల్లి సుభద్రాదేవి(95) మృతి చెందింది. శుక్రవారం ఏనుగల్లులో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ మేరకు ఎర్రబెల్లి, తెలంగాణ ప్రణాళిక సంఘం మాజీ ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ హాజరై బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం సుభద్రాదేవి అంత్యక్రియల్లో పాల్గొన్న ఎర్రబెల్లి పాడె మోశారు. పరామర్శించిన వారిలో మాజీ ఎమ్మెల్యేలు అరూరి రమేశ్, కొండేటి శ్రీధర్, రాజేశ్వర్‌రావు, టిస్కాబ్ చైర్మన్ మార్నేని, నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, యుగేంధర్‌రావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాజేశ్వర్‌రావు ఉన్నారు. అలాగే, వర్ధన్నపేట మండలంలోని ల్యాబర్తి సమీపం టేకులతండాలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వెంకట్రాం మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని ఎర్రబెల్లి పరామర్శించారు.

సర్టిఫికెట్లు అందజేస్తున్న జిల్లా మత్స్య అధికారి నాగమణి

చేపల పెంపకంతో ఆర్థికాభివృద్ధి సాధించాలి

కరీమాబాద్, మార్చి 28: రైతులు చేపల పెంపకంతో ఆ